# క్రిమినల్ కోర్టులో బతికి బయట పడిన వాళ్ళని: తరచుగా అడిగే ప్రశ్నలు మరియు సమాధానాలు

ఇమిగ్రేషన్ వచ్చిన వాళ్ళు అధికంగా గృహ హింస కి సంబంధించి సమాధానములు  గమనాగమనము ఇవ్వడానికి కష్ట పడతారు. అమెరికా కి రాక మునుపటి సంస్కృతి, అనుభవాలే కాకుండా ఇక్కడ సాంస్కృతికంగా తమ భాషా ప్రాప్యతను అందించే సేవలు లేకపోవడం కూడా భాదితులని న్యాయాన్ని కోరడానికి అంత సులువుగా ముందుకి రాకపోవడానికి ఒక పాత్ర పోషిస్తుంది. మైత్రి లో మేము బాధితులకి తమ న్యాయ ప్రయాణం లో సహాయము గా ఉంటాము, వాళ్ళు తమ అంతట తాము పోరాడుతున్నా లేక అందులో తమ ప్రమేయము లేకుండా ఇరుక్కున్నా మైత్రి సహాయము అందిస్తుంది, ముఖ్యముగా పోలీస్ లేక చట్టము సంబంధించిన పనులు. మేము ప్రో బోనో ప్రాజెక్ట్ వాళ్ళతో కలిసి పని చేసి క్రిమినల్ కోర్టులో బతికి బయట పడిన వాళ్ళని: తరచుగా అడిగే ప్రశ్నలు మరియు సమాధానాల సమాచారం ని సేకరించాము. కింది విభాగం కేవలం సలహా తప్ప ఏ విధముగా చట్ట బద్ద సూచనలు కాదు.

గమనిక :

- కోర్టు వ్యవస్థ విషయంలో వ్యక్తిగత ఎంపిక చేసుకొను హక్కు ప్రతివొకరికి కలదు.
- కోర్టు ప్రక్రియల విషయంలో మానసిక, ఆర్ధిక, భౌతిక, ఇమిగ్రేషన్, సాంస్కృతిక పరిస్థితులు మరియు ఖైదు అడ్డంకులు ఉండవచ్చు.
- భాదితులు వారి ఎంపికని అడ్వకేట్ వద్ద సమర్ధించవల సిన అవసరము లేదు.
- సమాచారము సరైన నిర్ణయాలు తీసుకొనుటకు తోడ్పడుతుంది. ఈ క్రింది ప్రశ్నలు, సమాధానాలు మైత్రిని సంప్రదించిన వారి అనుభవాలను అనుసరించి రాయబడినవి. ఇవి కేవలం కొన్ని ప్రశ్నలు మాత్రమే, భాదితుల ప్రశ్నలన్ని ఇక్కడ ప్రసంగించబడలేదు.

*** మైత్రి మరియు సిలికాన్ వ్యాలీ యొక్క ప్రోబోనో ప్రాజెక్ట్ కలిసి ఈ ప్రశ్నలను మరియు సమాధానాల్ని క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ కి సాక్షిగా పాల్గొనడానికి వెళ్లే ముందు సమాచారం కోసం వెతుకుతున్న వాళ్లకి సహకార పాడటానికి  సమకూర్చాము**

**1. నేను సాక్ష్యం చెప్పాలా? లేకపోతే ఏమి జరుగుతుంది?**

మీరు సాక్ష్యం చెప్పాల్సిన అవసరం వచ్చే అవకాశం వుంది. దయచేసి మీ నిర్వహణలో ఉన్న అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ అటార్నీతో మాట్లాడండి. మీరు సాక్ష్యమివ్వడానికి భయపడుతున్నారు / ఇష్టపడరని వారికి తెలియచేయండి. వారు మీ కేసుతో ముందుకు వెళ్ళేటప్పుడు దానిని పరిగణనలోకి తీసుకుంటారు.

**2. దోషిగా తేలితే నా జీవిత భాగస్వామి బహిష్కరించబడతారా?**

ఇమిగ్రేషన్ (వలస)కు సంబంధించిన నియమములకు చాలా అరుదుగా అవును / లేదు సమాధానం ఉంటుంది. బహిష్కరణ చాలా తీవ్ర నేరానికి పాల్పడిన వలసదారునికి వేస్తారు. మీ జీవిత భాగస్వామి బహిష్కరించబడతారరో లేదో న్యాయమూర్తి నిర్ణయం, ఇమిగ్రేషన్ వాళ్ళ చట్ట న్యాయమూర్తి నిర్ణయిస్తారు. దీనికి సంబంధించిన నిర్దిష్ట ప్రశ్నలకు ఇమిగ్రేషన్ పరిణామాలుకు, మీరు ఒక న్యాయవాదిని సంప్రదించాలి.

**3. నా జీవిత భాగస్వామి / భాగస్వామి జైలుకు వెళ్తున్నారా?**

ఇది కేసు వాస్తవాలను బట్టి ఆధారపడి ఉంటుంది. శిక్ష జరిమానాలు కావచ్చు, పరిశీలన కావచ్చు లేదా జైలు శిక్ష కావచ్చు.

**4. న్యాయమూర్తి నన్ను నమ్మకపోతే ఏమి జరుగుతుంది?**

నేరారోపణ కోసం ఇతర ఆధారాలు అందుబాటులో ఉండవచ్చు.

**5. నన్ను బాధించిన వాళ్ళ ముందు నేను సాక్ష్యం చెప్పాలా?**

ప్రస్తుతం సాక్షులందరూ బహిరంగ కోర్టులో సాక్ష్యమిస్తున్నారు అంటే మీ బాధితులు హాజరు కావచ్చు. మీరు కోర్టులో వున్నా అన్ని సమయాల్లో మీరు ఎల్లపుడు మీ అడ్వకేట్ తో ఉండటానికి అనుమతి ఉంది. సాక్షిని బెదిరించడం నేరం, మరియు మీరు బెదిరింపులను ఫిర్యాదు చేయచ్చు. COVID- మహమ్మారి సమయంలో, కొన్ని కోర్టు ప్రదర్శనలు రిమోట్ కావచ్చు. మీరు మీ దుర్వినియోగదారుడు ఒకే గదిలో ఉండాల్సిన అవసరం రాకపోవచ్చు, కానీ ఇతర పక్షమువారు ఒకే కాల్ లేదా వీడియో కాన్ఫరెన్స్ లో ఉండవచ్చు.

## 6. దుర్వినియోగదారుడిని శిక్షించవద్దని నేను కోర్టును అడగవచ్చా?

ఒక నేరానికి బాధితురాలిగా, మీరు సంఘటన గురించి మీ భావాలను DA కి తెలియజేయవచ్చు. మీరు ప్రతివాదికి ఇలా జరిగేలా చూడాలనుకుంటున్నాను అని చెప్పుకోవచ్చు. అందువల్ల ఛార్జీలు తొలగించబడతాయని హామీ లేదు. [పైన చెప్పినట్లుగా, న్యాయమూర్తి నేరం యొక్క తీవ్రత ఆధారంగా శిక్షలు నిర్ణయిస్తారు.]

## 7. దుర్వినియోగదారుడికి మరో అవకాశం ఇవ్వాలనుకుంటున్నాను అని నేను కోర్టుకు చెప్పగలనా?

ఒక నేరానికి బాధితురాలిగా, మీరు సంఘటన గురించి మీ భావాలను DA కి తెలియజేయవచ్చు. మీరు ప్రతివాదికి ఇలా జరిగేలా చూడాలనుకుంటున్నాను చెపుకోవచ్చు. అది ఛార్జీలు తొలగించబడతాయని ఇది హామీ ఇవ్వదు.

దుర్వినియోగదారుడు దోషిగా తేలితే, బాధితుల ప్రభావ ప్రకటన (విక్టింమ్స్ ఇంపాక్ట్ స్టేట్మెంట్) తెలిపే అవకాశం ఉంది. ఇది డీఏ మరియు న్యాయమూర్తికి అందించిన వ్రాతపూర్వక ప్రకటన లేదా ప్రసంగం కావచ్చు.

## 8. నేను పోలీసులను పిలవలేదు. నాకు రక్షణ ఆర్డర్ వద్దు. నేను ఏమి చెయ్యగలను?

గృహ హింసను పొరుగువారితో సహా ఎవరైనా సంఘటనను గమనించినా, విన్నా, చూసినా 911 / పోలీసులకు కాల్ చేయవచ్చు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోగానే వారు తరచుగా అత్యవసర రక్షణ క్రమాన్ని ఎంపికగా అందిస్తారు. మీకు రక్షణాత్మక ఆర్డర్ వద్దు అంటే మీరు ప్రతిస్పందించే పోలీసు అధికారికి తెలియజేయవచ్చు.మీ దుర్వినియోగదారుడిని అరెస్టు చేస్తే, కోర్టు మీతో వారు సంపర్కించుటకు అనుమతి

రద్దు చేస్తుంది. దానిని కోర్టు అనుమతితో శాంతియుత సంపర్కంగా సవరించడానికి ఒక ప్రక్రియ ఉంది. ఈ విషయములో మరింత సమాచారము కొరకు ఇక్కడ సంప్రదించగలరు:

https://www.scscourt.org/self_help/restraining/crim_ro.shtml

**9. నా జీవిత భాగస్వామి / భాగస్వామికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పమని అడిగారు. నాకు న్యాయవాది అవసరమా?**

లేదు, కానీ మీరు ఎప్పుడైనా న్యాయ సలహా తీసుకోవచ్చు.

**10. కోర్టు ప్రక్రియ ఎంత సమయం పడుతుంది?**

ఇది ప్రతి కేసుకు సంభందించిన వ్యక్తిగత పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. సమయం గురించి సరైన అవగాహనా పొందడానికి జిల్లా న్యాయవాదులతో మాట్లాడండి.

**11. సిపిఎస్ / డిఎఫ్ సిఎస్ కాల్ చేస్తే నేను ఏమి చేయాలి?**

పిల్లలు ఉన్న సంఘటన లేదా పిల్లలు పాల్గొన్న సంఘటన కోసం పోలీసు నివేదిక రూపొందించబడినప్పుడు, ఒక నివేదిక CPS / DFCS (సిపిఎస్ / డిఎఫ్ సిఎస్) కు పంపబడుతుంది. సంఘటన యొక్క పరిస్థితులను బట్టి, సిపిఎస్ / డిఎఫ్ సిఎస్ పిల్లల భద్రత, ప్రమాదం మరియు శ్రేయస్సును అంచనావేయుట కోసం మిమ్మల్ని సంప్రదించవచ్చు. సహాయము కోసం బాదితుల అడ్వకేట్ ని సంప్రదించండి.

**12. పిల్లలు దుర్వినియోగదారుడితో వెళితే, అతడు / ఆమె బహిష్కరించబడితే, నేను ఏమి చేయగలను?**

పిల్లల స్వాధీనం కుటుంబ చట్టం యొక్క విషయం. ఇమిగ్రేషన్ కి సంబంధించినది కాదు. ఖచ్చితమైన సమాధానం కోసం మీ కేసు వివరాలతో రిసోర్స్ పేజ్ లో పేర్కొన్న కుటుంబ న్యాయవాదిని సంప్రదించండి.

**13. దుర్వినియోగదారుడికి మళ్లింపు ఇస్తే దాని అర్థం ఏమిటి? (సాంటక్లార కౌంటి పరిమితం**

మళ్లింపు(డైవర్షన్) అనేది నేరస్థుడిని పరిశీలనలో (సాధారణంగా) ఉంచి వివిధ పునరావాసం చేయడంలో సహాయపడే తరగతులకు పంపే కార్యక్రమం. మళ్లింపు గురించి మరింత లోతుగా జిల్లా న్యాయవాదులతో చర్చించండి.

**14. నా పిల్లల్ని సాక్ష్యం చెప్పమని అడుగుతారా?**

చాలా సందర్భాలలో, సాధారణంగా పిల్లలు, వారి వయస్సును బట్టి, సాక్ష్యమివ్వవలసిన అవసరం ఉండదు.

**15. కోర్టు సపీనా జారీ ఉండి, నేను కోర్టుకు రాకపోతే ఏమి జరుగుతుంది?**

మీకు కోర్టుకు వచ్చి సాక్ష్యమివ్వడానికి ఆదేసం ఉండి, మీరు హాజరుకాకపోతే, కోర్టు మీకు వారెంట్ జారీ చేయవచ్చు. కోర్టు సపీనా జారీ చేస్తే మీరు తప్పక విచారణకి రావాలి.

**16. నా ఇమిగ్రేషన్ పరిస్థితి ఏమి అవుతుంది?**

ఇమిగ్రేషన్ అనేది ఒక సంక్లిష్టమైన ప్రక్రియ. దీనికి సులభమైన సమాధానం లేదు. అయితే, గృహ హింస బాధితులు ప్రాసిక్యూషన్ వారికి సహకరిస్తే, ఇమిగ్రేషన్ ఉపశమనం కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. మరింత సమాచారం కోసం, ఇక్కడ పేర్కొన్న సంస్థలను చేరుకోండి.

**17. పిల్లల సందర్శన జరగవచ్చని కుటుంబ కోర్టు పేర్కొంది. క్రిమినల్ కోర్టు రక్షణ ఉత్తర్వు ఇచ్చింది. CPO ని సవరించడం నా బాధ్యత?**

లేదు, కానీ సందర్శనను అనుమతించడానికి CPO ను సవరించాలి. ఏ పార్టీ అయినా దీని మార్పు కోసం అడగవచ్చు.

**18. నేను దుర్వినియోగానికి వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వడం వల్ల కాని, ఇవ్వక పోవడం వల్ల కాని పిల్లల సంరక్షణను కోల్పోతానా?**

కస్టడీని కుటుంబ కోర్టు నిర్ణయిస్తుంది. క్రిమినల్ కోర్టుకు పిల్లల జీవితాలతో సంబంధం లేదు. క్రిమినల్ కేసు లో పాల్గొనడం ఫ్యామిలి కోర్టు లో పిల్లల కస్టడిని ప్రభావితం చేస్తుందో లేదో వివరముగ తెలుసుకొనుటకు న్యాయవాదిని సంప్రదించండి.

**19. దుర్వినియోగదారుడు దోషిగా తేలితే, పిల్లలు తల్లిదండ్రులను చూడగలరా?**

సాధారణంగా, పిల్లలు తల్లిదండ్రులను చూడగలుగుతారు. అయితే, దోషులుగా తేలిన తల్లిదండ్రులతో పిల్లలు సురక్షితంగా ఉండకపోవచ్చని కోర్టు భావిస్తే, అప్పుడు కోర్టు ఇతర ఆర్డర్లు వేయవచ్చు. [పిల్లలకి ప్రమాదం బట్టి కోర్టు కొన్ని సందర్భాల్లో కస్టడి మరియు సందర్శనను పరిమితం చేయచ్చు.]

**20. దుర్వినియోగదారుడు దోషి కాదని తేలితే, నన్ను మరియు న కుటుంబం ను రక్షించుకోవడానికి మరొక మార్గం ఉందా?**

గృహ హింస బాధితులు ఎప్పుడైనా కుటుంబ కోర్టులో రక్షణాత్మక ఉత్తర్వు కోసం దాఖలు చేయవచ్చు.

**21. What does "proof beyond a reasonable doubt" mean?**

ప్రూఫ్ బియాండ్ ఎ రీసనబుల్ డౌంట్ అంటే క్రిమినల్ కోర్టున చూపవలసిన నిర్ణీత ఆధారము. అంటే, మీరుకాని లేక DA కాని వేరెవరిసైనా నేరస్థునిగా చూపిన ఆధారాలు, రుజువులు చాలా బలముగ ఉండవలెను అని దీని అర్థము. సబబైన/సహేతుకమైన రుజువు లేకపోతే కోర్టు దుర్వినియోగదారిణ్ణి నేరస్థునిగా పరిగణించదు.

**22. ప్రూఫ్ బియాండ్ ఎ రీసనబుల్ డౌంట్ కి, ప్రిపాండరెన్స్ ఆఫ్ ద ఎవిడెన్స్ (ఆధారాల ప్రాబల్యము) నకు వ్యత్యాసం ఏమిటి?**

ప్రిపాండరెన్స్ ఆఫ్ ద ఎవిడెన్స్ (ఆధారాల ప్రాబల్యము) ఫ్యామిలి కోర్టున ప్రాధమిక ఆధారముగా వాడుతారు. ఆధారములు ఇరువైపులా తూచిన తరువాత, ఆధిక్యత చాలా కొద్దిపాటి (51%)అయినా, న్యాయమూర్తి ఆధిక్యత ఉన్నవైపు తీర్పునివ్వవచ్చు. ఇది పైదాని(21) కన్నా తక్కువ ప్రాముఖ్యత కలది.

* ఈ పత్రము స్వయంసేవకంగా సిలికాన్ వ్యాలి ప్రోబోనో ప్రాజెక్ట్ (https://www.probonoproject.org/) మరియు మైత్రి ప్రాజెక్ట్ (www.maitri.org) తరపున అనువదించబడినది. ఇది సలహాగ పనిచేయడానికి ఉద్దేశించినది కాదు.

.